# కానుక

## కంటపల్లి సన్యాసిరాజు

**ఆ రోజు రాధామాధవ్‌ల పెళ్ళిరోజు! అదీ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీ-సాయంత్రం ఐదు అయింది మొదలు నీట్‌గా తయారై భర్త రాకకోసం ఎదురుచూస్తోంది. భర్త ఆఫీసుకు వెళుతూ 'ఈరోజు నీకో మంచి గిఫ్ట్ తెస్తాను' అని సస్పెన్స్‌లో పెట్టాడు.**

భర్తతెచ్చే ఆ గిఫ్ట్ ఏమిటా అని రోజంతా ఆలోచించింది. కాని అదేమిటో మాత్రం ఊహించలేక పోయింది.

మాధవ్ తనకు భర్తగా దొరకడమే ఒక అపురూపమైన వరం. తనకు ఎంత పెద్ద కానుక ఇచ్చినా అది మాధవ్‌కన్నా విలువయినది మాత్రం కాలేదు.

ప్రతీ ఆడపిల్ల తనకు మంచి భర్త దొరకాలని కలలు కంటుంది. ఆ కలలు కొందరి విషయంలో నిజమవుతాయి. ఆ కొందరిలో తనూ ఒకర్తి. తన అభిరుచులకు తగిన భర్త! తను ఎలాంటి జీవితం ఊహించుకుందో అంతకన్నా ఎక్కువే పొందుతోంది.

తనకి పాటలుపాడేవాళ్ళంటే చాలా ఇష్టం. మధు చాలా అద్భుతంగా పాడతాడు. 'కుమార్ సాను' వాయిస్‌లా ఎంతో గంభీరంగా ఉన్నట్టని పిస్తుంది.

అన్ని తెలుగు, హిందీ సినిమా సోలో సాంగ్స్ సూపర్‌గా పాడతాడు.

అతను పాడే ప్రతిపాటలో నాయిక తనే అనుకుని మురిసిపోతుంది. తనకోసమే పాడినట్లు పరవశించిపోతుంది.

అతని ఒళ్ళో తలపెట్టుకుని, అతని పాటలు వింటూ... అలా ఎన్నిరోజులయినా గడిపే యాలనిపిస్తుంది.

తనకి బొమ్మలంటే పిచ్చిఇష్టం. పత్రికల్లో ఆర్ట్ చూసి ఎంతో మురిసిపోతుంది. మధూ చాలా అందంగా బొమ్మలు గీస్తాడు. ఎంకిని ఎన్నో ఏంగిల్స్‌లో వేస్తాడు. అతను వేసే బొమ్మలంటే తనకు మరీ ప్రాణం.

తనకి కవితలూ, కథలూ రాసే వాళ్ళంటే చాలా ఇష్టం. మధూ కథలు రాస్తాడు. అప్పుడప్పుడు కవితలు కూడా రాస్తాడు.

పెళ్ళికి ముందు తనకు రాసిన కవితలు... ఎంత బాగుండేవి. పదే పదే చదివేది.

తను ఆ విషయం ఆనందంగా తన ఫ్రెండ్స్‌కి చెప్తే 'ఆ ఎక్కడో కాపీ కొట్టి ఉంటాడు' అని ఆటపట్టించే వారు!

మాధవ్ తనని ఎక్కడో చూశాడనీ... తను అతనికి నచ్చిందనీ, ఎవరో చెప్పింది విని పెళ్ళి చూపులు ఏర్పాటుచేశారు అమ్మా, నాన్న.

పెళ్ళిచూపులకు కూర్చోనని తను రాద్ధాంతం చేసింది. అప్పటికే ఎన్నో పెళ్ళిచూపులు కట్నం లాంటి ఫార్మాలిటీస్ కుదరక కాన్సిల్ అయిపోవడం తనకు విసుగ్గా ఉండేది!

ఆడపిల్ల వాళ్ళకు నచ్చితేచాలు. ఇక తమ ఇష్టా ఇష్టాలతో పనిలేకుండా అన్నీ జరిగిపోతాయి. ఆ విషయమే అమ్మతో అంది తను. అమ్మసరిగా పట్టించుకోలేదు.

'కోరి వచ్చిన సంబంధం' తప్పలేదు. పెళ్ళి చూపులకు బలవంతంగా కూర్చుంది. మెల్లగా తనే కళ్ళు పైకెత్తి... మాధవ్‌ను చూసిన మొదటి క్షణం... తన గుండె లయ తప్పింది! 'రాధా హృదయం మాధవ నిలయం' అని పాడాలనిపించింది. తొలిచూపులో ప్రేమ అంటే ఇదేనేమో అనిపించింది.

అన్ని మాటలూ అయిపోయాయి.

పెళ్ళి కావడానికి ఆరునెలలు గ్యాప్! ఏవో కారణాలు!

ఆ మన్మధరూపం తన సొంతం కావడా నికి ఆరునెలలవుతుందా. ఇంత గ్యాప్ తను భరించగలదా అనుకుందో క్షణం.

వారం తిరక్కుండానే మాధవ్‌నుంచి లెటర్!

'నేను క్షేమం మీరు కూడా క్షేమం' లాంటి మామూలు ఉత్తరాలు మాత్రమే తెలిసిన తనకు ప్రేమలేఖలో ఉన్న మాధుర్యం, ఉత్తరాలు రాయడం కూడా ఒక కళే అని తెలుసుకుంది.

'నా హృదయంలో ఉదయించిన తొలి జాబి



లికి'

అంటూ ఎంత అందంగా సంభోధించాడు.

'నా ఊహల ఊయలలో విహరించే రాధకు' అలా ఎన్నో ఉత్తరాలు!

ఇవి అక్షరాలా? లేక ముత్యాలా? అన్నంత అందమైన రైటింగ్ మధూది.

అంతటి అందమైన ఉత్తరాలకు రిప్లయ్ ఎలా రాయాలో తనకి అప్పట్లో అస్సలు తట్టేదికాదు.

రిప్లయ్ ఎలా ఇవ్వాలా అని ఆలోచిస్తున్న క్షణంలోనే మధూ నుండి ఫోన్ అందుకుంది.

'లెటర్ అందిందా?'

'ఆ...ఆ...' తనలో కంగారు.

'రిప్లయ్ రాస్తున్నావా?'

'ఎలా మొదలు పెట్టాలో అర్థంకావడం లేదుకదూ?'

తన మనసులో ఫీలింగ్‌ని అంతక్లియర్‌గా చెప్పేసరికి స్టన్నయింది. ఏవేవో కబుర్లు! ఎన్నో కబుర్లు!

మొదటిసారిగా అతన్తో మాట్లాడిన ఆ అనుభూతిని మరిచిపోగలదా?

ఇంకోసారి లెటర్‌లో చిన్న పజిల్ అని రాశాడు.

'రెడ్ ఆపిల్ డసెంట్ హావ్ ఎనీ మూమెంట్ ఆఫ్టర్ డివైడ్ హారిజాంటల్లీ అండ్ వెర్టికల్లీ'

ఆసెంటెన్స్‌లో ఉన్న స్పెషాలిటీ ఏమిటో ఎంత ఆలోచించింది తను.

తన మొద్దు బుర్రకి అస్సలు తట్టలేదు.

ఎర్రని ఆపిల్ అంటే తన బుగలేమో! లేక తన పెదవులేమో! చివరకు ఓడిపోయానని మధూకు ఫోన్ చేసింది తను.

ఎంత మధురంగా నవ్వాడు తన మాటలకి. నీ మొహానికి అంత తెలివి కూడానా అని కాబోలు!

"చిన్న క్లూ ఇవ్వనా! ఆ వాక్యంల మనిద్దరం ఉన్నాం ట్రైచేయి! చాలా సింపుల్!" అన్నాడు.

'కొంపదీసి డబుల్ మీనింగ్ లేదుకదా! ఛీ! ఎంతో రిజర్వ్‌డ్ తన మధు! అలాంటి వెకిలి వేషాలు వేయడు' అన్న గట్టినమ్మకం తనకు.

ఆ నమ్మకం అక్షరాలా నిజమయింది. రెండు రోజుల్లో కనుక్కోలేకపోయింది తను. మధూయే లెటర్‌లో రాశాడు... దానిలో ఉన్న అర్థమేమిటో. తన ఆశ్చర్యం ఇంతా అంతా కాదు.

ప్రతీ పదం తాలూకు మొదటి అక్షరం తీసి రాస్తే 'రాధా మాధవ్' అని వస్తుంది. అతని తెలివితేటలకూ, సమయస్ఫూర్తికీ ఎంతో సంబరపడి పోయింది.

ఆ ఆరునెలల్లో ఎన్నో అనుభూతులు. ప్రేమలో ఉన్నమాధుర్యం తెలుసుకుంది. అప్పుడే సంవత్సరం అయిపోయిందా?

తమ అన్యోన్య దాంపత్య జీవితంలో ఇలాంటి మధురమైన స్మృతులు ఇంకా ఎన్ని ఉంటాయో!

★ ★ ★

మాధవ్ రాకతో ఆలోచనలను కట్టిపెట్టి ఈలోకంలోకి వచ్చింది రాధ! రాధముఖంలో ఆనందం తనకుతెచ్చే గిఫ్ట్ కోసం యాంగ్జయిటీ!

కాని... ఆ ఆనందం ఆమె ముఖంలో ఎంతో సేపులేదు.

కారణం...

మధూ ముఖంలో కళ లేదు!

ఎప్పుడూ నవ్వే అతని కళ్ళల్లో ఏదో వెలితి!

వస్తూనే ఎంతో ఆనందంగా ఉండే తన మధూయేనా?

ప్రతీ సాయంత్రం తమకి ఎంతో ఆహ్లాదంగా గడుస్తుంది!

అలాంటిది పెళ్ళిరోజు సాయంత్రం ఇంకా స్పెషల్‌గా గడపాలనుకుంది. కాని...

"చాలా బోర్ కొట్టిందికదూ! రోజంతా." సాధారణంగా అడుగుతుంటాడు.

"రోజంతా ఒంటరిగా ఉండవలసి వస్తుంది కదూ!" ఆప్యాయంగా అడుగుతాడు.

కాని తను ఏనాటికీ ఒంటరి కాదు! ఫిజికల్‌గా అతను దూరంగా ఉన్నా మెంటల్‌గా తనకి ఎప్పుడూ దగ్గరే ఉంటాడు.

తన ఆలోచనల నిండా ఎప్పుడూ అతనే!



కొత్తగా పెళ్ళయి అయిన వాళ్ళకు దూరంగా వచ్చినా, తను ఎందుకో ఎప్పుడూ ఒంటరితనం ఫీలవ లేదు. మధు అందించే ప్రేమలో తను అందరినీ మరిచిపోయింది.

పగలు అతను రాసిన కథలను ఫెయిర్ చేస్తుంది! ముగింపు రాయని కథలకు ఇలా ఉంటే ఎలా ఉంటుంది అని ఆలోచిస్తుంది. సూచనలు ఇస్తూ ఉంటుంది.

ప్రేమను పంచే మనిషిచెంత ఉంటే ప్రపంచంలో ఏదీ గుర్తుకురాదు. అతనితోనే తనలోకం!

'నీ ఆలోచనలు తరువాత- ముందు మధు మూడ్ ఎందుకు అలా ఉందో కనుక్కో!' మనసు హెచ్చరించింది.

'మధూ! ఏమిటి అదోలా ఉన్నారు?' ఆందోళనగా అడిగింది రాధ.

"ఈ ఎన్వలప్ చూస్తే నీకే తెలుస్తుంది." అంటూ ఒక ఎన్వలప్ చేతిలో పెట్టి లోపలికి వెళ్ళిపోయాడు.

కొంపదీసి 'ట్రాన్స్‌ఫర్', 'ట్రైనింగ్' లాంటివి కాదు కదా! పెళ్ళిరోజు ఎంతో హేపీగా గడుపుదామనుకుంటే ఇదేమిటి అవాంతరం! తనకు తెచ్చే గిఫ్టని ఎంతో ఊరిస్తూ ఊరిస్తూ తనకిస్తాడని ఎంతగానో ఊహించుకుంది! అలాంటిది కనీసం ఆ టాపిక్ కూడా ఎత్తకుండా, మూడీగా ఉన్నాడంటే, ఆ ఎన్వలప్‌లో ఏదో విశేషం ఉండి ఉంటుంది.

ఆత్రంగా ఎన్వలప్ ఓపెన్ చేసి చూసిన రాధకు గుండె ఆగినంత పనయింది.

ఆ ఎన్వలప్‌లో ఉన్న ఫొటో చూసి, తన కళ్ళను తానే నమ్మలేకపోయింది. శరీరంలో ఉన్న శక్తినంతా, ఎవరో లాగేసినట్లయి పక్కనేఉన్న సోఫాలో కూలబడింది.

రాధ ప్రక్కన ఇంకో వ్యక్తి ఉన్న ఫొటో అది!

మధూ తనని అనుమానిస్తున్నాడా? తను ఇదివరకు ఎవరితోనో... ఛీ!ఛీ! ఊహించుకోడానికే అసహ్యంగా ఉంది! జీవితంలో తను మొదటిసారిగా ప్రేమించిన వ్యక్తి మధూ! అలాంటిది తనకు ఇంకో వ్యక్తితో సంబంధం ఉందని నమ్ముతున్నారా?

మళ్ళీ మళ్ళీ చూసింది!

ఖచ్చితంగా అది తన ఫొటో, మరి ప్రక్కనున్న వ్యక్తి? ఏమో ఎప్పుడూ చూసినట్లు కూడా గుర్తులేదు.

తమ పెళ్ళిరోజే ఇది అందేటట్టు పంపారు, అంటే ఇది ఖచ్చితంగా ఎవరో కుట్ర పన్నారు. ఎవరో ప్లాన్‌గా చేశారు. తమ అన్యోన్యతను చూళ్ళేక ఎవరో శత్రువులు ఇలా కల్పించారు. దానిని మధూ నమ్మాడు! అనుమానిస్తున్నాడు!

తను ఒక 'మహోన్నత' వ్యక్తిగా ఊహించుకున్న మధు కూడా, ఒక మామూలు మగాడిలాగే ప్రవర్తించాడు.

ఆడది ఎంత అమాయకురాలు!

అణునంత అభిమానం చూపిస్తేచాలు. ఆకాశమంతా ప్రేమను పంచుతుంది.

కాని... మగాడు?

ఆవగింజంత లోపాన్ని భూతద్దంలో చూసి అనుమానిస్తాడు అవమానిస్తాడు.

పెళ్ళిలో పెద్దలు కొత్తజంటని చూసి ఏమంటారు?

సీతారాముల్లా ఉన్నారు అని కదూ!

రాముడిలా భార్యను అనుమానించి అడవికి పంపేయమనా వాళ్ళ ఉద్దేశ్యం! లేకుంటే ఎవరో ఆకాశరామన్న ఫొటో పంపిస్తే దానిని పట్టుకుని తనను అనుమానిస్తారా?

పెళ్ళయిన సంవత్సరంలో తన గురించి ఇదేనా అతను తెలుసుకుంది?

రాముడయినా దేవుడయినా మగాడి బుద్ధి ఎక్కడికి పోతుంది? కాని... తను సీతకాదే... అగ్నిప్రవేశం చేయడానికి? తన పవిత్రతను ఎలా నిరూపించుకుం

## పాపం అనిల్!




ఈ మధ్య ఏదో షూటింగ్ కోసం ఊటీ వెళ్ళాడు అనిల్ కపూర్. ఒకరోజు ముందుగా షూటింగ్ పూర్తవడంతో ఆ ముక్క ఫోన్ చేసి బొంబాయిలో ఉన్న తన భార్యకి చెప్పాడు అనిల్. మరయితే అక్కడ ఉండి ఏం చేస్తారు. తెల్లవారుఝామునే ఫ్లయిట్ ఉంది కదా, వచ్చేయండి అందిట. అయితే పట్టించుకోకుండా మధ్యాహ్నం ఫ్లయిట్‌కి బయల్దేరి బొంబాయి చేరుకున్నార్ట. ఎయిర్ పోర్టులో తనని రిసీవ్ చేస్కోడానికి ఎవరూ రాక పోగా కనీసం కారుకూడా పంపలేదట. అలా చాలాచేపు చూసిన అనిల్ చివరికి టాక్సీలో ఇల్లు చేరాట్ట. పాపం అనిల్!

-మౌర్య




జి.శివరాం, సీనియర్ అకౌంటెంట్, సబ్-ట్రెజరి ఆఫీస్, పెనుగొనియ-పోస్ట్, తూర్పుగోదావరి-534 320.



## సినీనటి

"అరేయ్...సురేష్..మీ అమ్మకు పదహారు సంవత్సరాలప్పుడు నీవు పుట్టావనుకో...ఇప్పుడు నీకు పదేళ్ళు కదా! మరిప్పుడు మీ అమ్మకు ఎన్ని సంవత్సరాలు" లెక్కల మాష్టారు అడిగాడు.

'పదహారు సంవత్సరాలే సార్"

"వెధవ...కరెక్టుగా చెప్పు"

"మా మమ్మీ సినీనటి సార్"

-చుక్కల గోపిచందర్,
మహబూబాబాద్.

టుంది?

మనసు పొరల్లో కదిలీ కదలని ఏదో జ్ఞాపకం!

అవును ఖచ్చితంగా అలానే జరిగి ఉండాలి! అంతవరకు చిక్కుముడిలా ఉన్న విషయం ఒక్కొక్కటీ విడిపోసాగింది

మధూకి నిజం చెప్పాలి! తన పవిత్రతను నిరూపించుకోవాలి! ఎలాగయినా అతనికి నచ్చ చెప్పాలి! మధూని విడిచి తను ఒక్కక్షణం కూడా దూరంగా ఉండలేదు! అలాంటిది శాశ్వతంగా దూరం కావలసి వస్తే... తను భరించలేదు.

తనకు బాగా గుర్తు! ఖచ్చితంగా అది ఆ ఫొటోయే!

తనుకాలేజీకి వెళ్ళే కంగారులో... పుస్తకాల్లో నెగెటివ్ పెట్టి...తీరా స్టూడియోకి వెళ్ళి నెగెటివ్ ప్రింట్ చేయిద్దామనుకుంటే... ఎంత వెతికింది తనూ... ఇంటిదగ్గర అమ్మతిట్లు!

తను మధూకి ఆ విషయమే చెప్పాలి!

మధూ పడుకుని ఏదో చదువుకుంటున్నాడు. తను ఇంత మధనపడుతూంటె... అతను హాయిగా చదువుకుంటున్నాడు. కోపాన్ని అణచు కుంది!

'మధూ...

'ఊ...' పుస్తకంలోనుంచే పలికాడు. కనీ సం రాధ ముఖంకూడా చూడలేదు.

"ఆ ఫొటో..." చెప్పబోయింది. అమె మాట పూర్తికాకుండానే...

"ఆ ఫొటో వాది కాదంటావ్! వాడితొ నికు ఎలాంటి సంబంధం లేదంటావ్! లేదంటే... నా నెగెటివ్ పారేసుకున్నాను. అది ఎవరికో దొరికింది. ఎవడో దానికి వాడి ఫొటో జతచేసి మీకు పంపారు అంటావ్! అంతేనా?' ' మధూ అంత సీరియస్‌గా అనేసరికి రాధ అవాక్కయింది.

కన్నీళ్ళు ఉబికి వచ్చాయి.

అమాంతంగా రాధ మంచంపై బోర్లా పడు కుని వెక్కి వెక్కి ఏడవసాగింది.

"నిజం మధూ... నీవు నమ్మినా నమ్మక పోయినా ఇది ముమ్మాటికీ నిజం! మనం హ్యాపీగా ఉండడం చూడలేక ఎవరో ఇలా నాటకం ఆడారు" చెప్పింది రాధ!

రెండు చేతులతో రాధని లేవనెత్తాడు మధు!

'పిచ్చిరాధా! నాకు తెలీదూ నా రాధ మనస్సు! ఎంచిగంధం, మల్లెపూలు జ్ఞప్తికి తెచ్చేటంతటి స్వచ్ఛమైన మనసు నా రాధదని! నిన్ను ఆటపట్టించడానికి నేనే ఆ ఫొటో అలా ప్రింట్ చేయించాను. ఇదే నా పెళ్ళి కానుక!"

నమ్మలేనట్లు చూసింది రాధ! ఇంకా ఆమె షాక్ నుంచి తేరుకోలేదు!

"నీవెప్పుడూ నన్ను అడుగుతూ ఉండే దాని వి గుర్తుందా? 'మధూ! నన్ను మీరు మొదటి సారిగా ఎక్కడ చూశారు అని!' నేను ఇంతవరకు ఆ విషయం నీకు చెప్పకుండా దాచాను. ఒక మంచిరోజు ఎప్పుడూ గుర్తుండే విధంగా చెప్పాలనుకున్నాను. అదీ వెరైటీగా!

నీవు పోగొట్టుకున్న నెగెటివ్ నాకే దొరికింది. దానిని ప్రింట్ చేయించి, నీ అందం చూసి పిచ్చివాణ్ణి అయ్యాను. ఎలాగైనా ఈ అమ్మాయినే చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నెగెటివ్ కవర్ మీద ఉన్న స్టూడియోలో నీ గురించి ఎంక్వయిరీ చేసి..." చెప్పుకు పోతున్నాడు మధూ!

"యూ... ఇంత డ్రామా ఆడతావా?" అంటూ గాఢంగా కౌగిలించుకుంది రాధ!

చిన్న చిన్న థ్రిల్లింగ్స్ కేవలం కథలకూ, సినిమాలకూ మాత్రమే పరిమితం అనుకున్న రాధ, నిజజీవితంలో కూడా ఇలాంటివి జరుగుతాయనీ, రచయిత అయిన మధు ఇలాంటి ప్రాక్టికల్ సంఘటనలు నిజజీవితంలో కూడా సృష్టించాడనీ ఊహించలేదు.

అపురూపమైన అలాంటి ప్రత్యేకమైన కానుకలు ఇంకా మాధవ్ ఎన్ని ఇస్తాడో!

కంటపల్లి సన్యాసిరాజు
స్టేట్‌బ్యాంక్ ఆఫ హైదరాబాద.
ఆర్మూరు బ్రాంచి
నిజామాబాదు జిల్లా.

★

## శ్రీమతి ఏ. శ్రీదేవి

# ప్రాణ ప్రణయాలు

వచ్చే సంచిక నుండి ప్రారంభం